నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES



వంగూరు మండలం కోనేటిపూర్‌లో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

# నేను మీ బిడ్డను..

- పెత్తందారులు నన్ను ఓడించాలని కుట్రలు చేస్తున్నారు
- మరోసారి మీ దీవెనలు అందించండి
- అచ్చంపేటను ఆగం కానివ్వొద్దు
- గ్యారెంటీ స్కీంల పేరుతో కాంగ్రెస్ మోసం
- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- గ్రామగ్రామానా ప్రజల నీరాజనం

'నేను మీ బిడ్డను.. నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు అచ్చంపేట ప్రజల కోసమే బతుకుతా.. చస్తే ఈ ప్రాంత ప్రజల కోసమే చస్తా.. అంతే కానీ ప్రజాసేవను వీడను.. పెత్తందారులంతా ఒక్కటయ్యారు.. ఎలాగైనా నన్ను ఓడించి తీరుతారట.. వాళ్ల అక్రమ దందాలను అడ్డుకున్నందుకు, వారి పెత్తనానికి మద్దతు పలకనందున నన్ను ఓడించేందుకు ఎన్ని డబ్బులైనా ఖర్చుపెట్టి ఓడిస్తారట.. కాంగ్రెస్ నాయకులు గ్యారెంటీ స్కీంల పేరుతో మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారు. వారి కపట మాటలు నమ్మి మోసపోతే గోసపడతాం.. అచ్చంపేటను ఆగం చేస్తారు.. అందుకే మరోసారి మీ దీవెనలు అందించండి, మీకు సేవకుడినై పనిచేస్తా..' అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రకటించారు.

- అచ్చంపేట, అక్టోబర్ 20

- అసెంబ్లీ ఎన్నికల్లో సాంకేతికత
- నాగర్‌కర్నూల్ జిల్లాలో నిఘా
- ప్రత్యేక యాప్‌లు, వెబ్‌సైట్లు
- సీనియర్ సిటిజన్లు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించేలా..
- ప్రలోభాలను గురిచేస్తే ఫిర్యాదు చేసేందుకు సీ-విజిల్ యాప్
- స్వేచ్ఛ, శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ కు కసరత్తు
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- నిరంతర పర్యవేక్షణ

అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నారు. స్వేచ్ఛ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలన్న ఉద్దేశంతో కేంద్ర ఎన్నికల సంఘం పక్కా ప్రణాళికలు రూపొందించింది. ఇందుకోసం ప్రత్యేకంగా యాప్‌లు, వెబ్‌సైట్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ఎక్కడి నుంచైనా క్షణాల్లో అరచేతిలోనే సమాచారం తెలుసుకునే వీలున్నది. పోటీ చేసే అభ్యర్థులు సైతం సభలు, ప్రచారం, సమావేశాలు నిర్వహించుకునేందుకు సువిధ యాప్ ద్వారా అనుమతి తీసుకోవచ్చు. దీంతో రిటర్నింగ్ అధికారుల చుట్టూ తిరిగే అవసరం ఉండదు. అలాగే సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టింది. ఎవరైనా ప్రలోభాలకు గురిచేస్తే వెంటనే ఫిర్యాదు చేసేందుకు సీ-విజిల్ యాప్‌ను ఉపయోగించుకోవచ్చు. ఓటరు నమోదు, అడ్రస్ మార్పునకు పీడబ్ల్యూడీ యాప్.. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లు.. పోటీలో ఉన్న అభ్యర్థుల వ్యయాన్ని పరిశీలించి ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు ఎంసీఎంసీ, ఎస్ఎస్‌పి నిఘా బృందాలు సిద్ధంగా ఉన్నాయి. ఇలా సాంకేతిక ప్రక్రియలో ఎలక్షన్ల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. బ్యాంకు లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎవరైనా బ్యాంకులో రోజుకు రూ.లక్ష నగదు జమ, ఉపసంహరణ చేసే ఖాతా వివరాలపై దృష్టి సారించారు.

- నాగర్‌కర్నూల్, అక్టోబర్ 20

# అరచేతిలో..

## ఎన్నికల సమాచారం




IV



బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులతో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

# మరింత అభివృద్ధి చేస్తా..

- కేసీఆర్‌ను మరోసారి సీఎం చేసుకుందాం
- బీఆర్ఎస్‌ను ఆదరించాలి
- ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి
- గులాబీగూటికి చేరిన కాంగ్రెస్ నేతలు



## కాత్యాయనీ.. శుభప్రదాయనీ

- ప్రత్యేక అలంకారంలో శ్రీశైల భ్రామరీ
- హంసవాహనంపై మల్లన్న దంపతులు

8

### అభివృద్ధి, సంక్షేమ పథకాలపై

# ప్రచారం చేయాలి

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- సోషల్ మీడియా వారియర్స్‌తో సమావేశం
- బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

8


బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి